పి4 నీడ్ సర్వే సక్రమంగా నిర్వహించాలి

విశాలాంధ్ర - పాయకరావుపేట: పి4 నీడ్ సర్వే సక్రమంగా నిర్వహించాలని ఎంపీడీవో జయప్రకాశరావు ఆదేశించారు. మండలంలోని పలు గ్రామాలలో పి4 సర్వే నిర్వహిస్తున్నారు. శ్రీరాంపురంలో జరిగిన సర్వేను ఎంపీడీవో జయప్రకాశరావు పరిశీలించారు. నిరుపేద కుటుంబాలను గుర్తించి వారికి ఆర్థికంగా, సామాజికంగా, ఉపాధి పరంగా అవకాశాలు కల్పించేందుకు సర్వే నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వై. సత్యనారాయణ, వెల్ఫేర్ అసిస్టెంట్ పి.వినయ్ తదితరులు పాల్గొన్నారు.

కొట్టుకున్నా... కలిసే ఉందాం...

- కూటమిలో సమస్యలుంటే కూర్చుని మాట్లాడుకుందాం
- మరో 15 ఏళ్లు అధికారంలో మనమే ఉండాలి
- అవినీతి వైసిపికి అవకాశం ఇవ్వకూడదు: ఎమ్మెల్సీ నాగబాబు

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: కూటమిగా ఉన్నప్పుడు సమస్యలు ఉంటాయి వాటిని కూర్చుని మాట్లాడుకుని పరిష్కరించుకుందాం.. మరో 15 ఏళ్లు మన కూటమి అధికారంలో ఉండాలంటే సర్దుకుపోవాలని ఎమ్మెల్సీ, జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొణిదల నాగబాబు పార్టీ శ్రేణులకు ఉపదేశించారు. అనకాపల్లి జిల్లా, అరకు, పాడేరు, భీమిలికి చెందిన ముఖ్య నాయకులు, కార్యకర్తలతో అనకాపల్లి జిల్లా కేంద్రంలో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జనసేన పార్టీతో పాటుకు టీడీపీ, బిజెపి కార్యకర్తలు నాయకులు, మహిళా నాయకులు ఉన్నారని, వారందరితో మరో 15 సంవత్సరాలు కలిసిమెలిసి ఉండాలని, అలాంటప్పుడు కొన్ని ఇబ్బందులు ఎదురైనప్పటికీ అవన్నీ సర్దుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. అనకాపల్లి పార్లమెంటరీ నియోజకవర్గానికి సంబంధించిన ఎంపీ సీటు మొదటగా నా పేరు ప్రకటించి పొత్తు ధర్మంలో భాగంగా బిజెపి అభ్యర్థికి కేటాయించడం జరిగిందని గుర్తు చేశారు. ఉత్తరాంధ్ర అంటే తనకు ఎంతో ఇష్టమని అలాగే ఉత్తరాంధ్ర నాయకులు అంటే తనకు ఎంతో గౌరవమని చెబుతూ అతి త్వరలోనే ఉత్తరాంధ్రలో జనసేన పార్టీ కార్యాలయం ఏర్పాటు చేస్తానని అన్నారు. రాష్ట్రస్థాయి కమిటీలు విషయంలో ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ స్వయంగా కమిటీల ఏర్పాటు నిర్ణయిస్తారని మరొకసారి రాక్షస పాలన దుర్మార్గపు పాలన చేసిన వైసిపిని మళ్ళీ గద్దె నెక్కించకూడదని, అలాంటి పాలన ఆంధ్రప్రదేశ్‌కు రాకూడదని అన్నారు. కూటమిలో సమస్యలు టిడిపి నాయకులతో చర్చించి సమస్యల పరిష్కరిస్తామని అన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో లిక్కర్ నుంచి స్థలాల దగ్గర నుంచి తినే తిండి దగ్గర నుంచి మట్టి దగ్గర నుంచి అన్ని అవినీతి మాయం చేసిందన్నారు. వారికి జనంలో తిరిగే అర్హత కూడా లేదన్నారు. అభివృద్ధి విషయంలో గత ప్రభుత్వంలో ఐదేళ్లలో కూడా చేయలేని పనులు మనం ఒక్క సంవత్సరంలోనే చేసి చూపించామని ఏజెన్సీ ప్రాంతాలు అరకు, పాడేరు 500 కిలోమీటర్లు వరకు 350 కోట్లుతో 200 గ్రామాలు కలుపుతూ కొత్త రోడ్లు పవన్ కళ్యాణ్ చొరవతో వేశామన్నారు. పార్టీ సభ్యత్వ నమోదు ప్రారంభం కాబోతుందని అధికారంలో లేనప్పుడే చాలా బాగా జరిగిందని అదే అధికారంలో ఉన్నప్పుడు ఇంకా అద్భుతంగా చేయాలని, ఇప్పటివరకు సుమారు 95 కోట్ల పైచిలుకు క్లెయిమ్స్ ఇచ్చి ఉన్నామని ఈ సభ్యత్వం కార్యకర్తలకు ఎంతో ఉపయోగకరంగా ఉందని అన్నారు. అనకాపల్లి శాసనసభ్యులు మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ, పెందుర్తి నియోజకవర్గం శాసనసభ్యులు, జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు పంచకర్ల రమేష్ ఎలమంచిలి శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్ నేతృత్వంలో కార్యక్రమం జరిగింది.

అలంకారప్రాయంగా చెత్త సేకరణ కేంద్రాలు

విశాలాంధ్ర - నర్సీపట్నం రూరల్: గ్రామాల్లో పారిశుధ్యం మెరుగుదలకు ప్రభుత్వాలు లక్షలు వెచ్చించి నిర్మించిన చెత్త సంపద తయారీ కేంద్రాలు అలంకారప్రాయంగా మారాయి. ప్రతి పల్లెల్లో సంపూర్ణ స్వచ్ఛత సాధించేలా ఇంటింటా చెత్తను సేకరించి దాని నుంచి సంపద సృష్టించి తద్వారా పంచాయతీల ఆదాయం పెంచుకోవాలంటూ ప్రభుత్వం దిశానిర్దేశం చేసింది. స్వచ్ఛభారత్‌లో భాగంగా గ్రామాలను చెత్తరహిత గ్రామాలుగా తీర్చిదిద్దడమే కాకుండా అదే చెత్తతో ఎరువులను తయారు చేసి రైతులకు అమ్మగా వచ్చిన నిధులతో పంచాయతీ అభివృద్ధికి వినియోగించాలని ఉద్దేశంతో రాష్ట్ర వ్యాప్తంగా పల్లె శుభ్రత కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. జాతీయ ఉపాధిహామీ నిధులు నుంచి జనాభాను బట్టి రూ.5 లక్షల నుంచి రూ.7 లక్షల వరకు నిధులు మంజూరు చేసింది. నర్సీపట్నం మండలంలోని 12 పంచాయతీలకు గాను 11 పంచాయతీల్లో చెత్త సేకరణ కేంద్రాలు ఏర్పాటు చేశారు. నాలుగైదు పంచాయతీల్లో చెత్త సేకరణ ద్వారా వర్మికంపోస్టు తయారు చేస్తున్నారు. మిగతా పంచాయతీలో చెత్త సేకరణ కేంద్రాలు ఉన్నప్పటికీ వాటిని పూర్తిగా వినియో గంలోకి తీసుకురాలేదు. దీంతో ప్రభుత్వం యొక్క ఆశయం నీరుకారిపోతుంది. స్వచ్ఛభారత్ అంటూ అధికారులు హడావుడి తప్ప ఆచరణకు మాత్రం నోచుకోవట్లేదు.

క్లాప్ మిత్రులను నియమించినా...

చెత్త తరలింపు నిమిత్తం ప్రతి వెయ్యి మంది జనాభాకు ఒక క్లాప్ మిత్రులను నియమించారు. చెత్తను సేకరించి కేంద్రాల్లో కుళ్లబెట్టాలి. ఆ తర్వాత వానపాములను వదిలి వర్మికంపోస్టు తయారుచేయాలి. దానిని మార్కెటింగ్ చేయడం ద్వారా పంచాయతీలకు ఆదాయం లభిస్తుంది. ఉదయాన్నే చెత్త సేకరణ సమయంలో ఫోటోలు తీసి అప్లోడ్ చేయాలని నిబంధనలు ఉండడంతో కొన్ని గ్రామాల్లో ఇక్కడి వరకు బాగానే చేస్తున్నారు. ఆ తర్వాత చెత్తను తీసుకెళ్ళి గ్రామా చివర్లో వేయడం లేదా సంపద

కేంద్రాలలో తగులబెట్టడమో చేస్తున్నారు. దీంతో స్వచ్ఛ భారత్ కార్యక్రమం నీరుగారుతుందని ప్రజల్లో అసంతృప్తి వ్యక్తమవుతోంది. పారిశుద్ధ్యం నిర్వహణకు ప్రభుత్వం పెద్దమొత్తంలో నిధులు ఖర్చు చేస్తున్నా క్షేత్రస్థాయిలో పట్టించుకోక ఫలితాలు రావడంలేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వం స్పందించి అలంకారప్రాయంగా ఉన్న చెత్తసంపద తయారీ కేంద్రాలను వినియోగంలోకి తీసుకరావాలని ప్రజలు కోరుతున్నారు.

ఘనంగా అల్లు రామలింగయ్య 21వ వర్ధంతి

విశాలాంధ్ర - అనకాపల్లి: ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్య మండలి సీనియర్ కళాకారులు, స్వాతంత్ర సమరయోధులు, సినీ హాస్య నటులు అల్లు రామలింగయ్య 21 వర్ధంతి కార్యక్రమం సిపిఐ కార్యాలయంలో బుధవారం ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో నిర్వహించారు. అల్లు రామలింగయ్య చిత్రపటానికి ప్రజానాట్యమండలి జిల్లా గౌరవ అధ్యక్షులు రాజాన దొరబాబు పూలమాలవేసి నివాళులర్పించారు. రాజాన దొరబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి గొర్లె దేముడు బాబు మాట్లాడుతూ అల్లు రామలింగయ్య ప్రజానాట్యమండలిలో సుదీర్ఘకాలం పనిచేసి నాటక రంగంలో మంచి గుర్తింపు పొందారన్నారు. అల్లు రామలింగయ్య నటనకు గుర్తింపుగా 2001వ సంవత్సరంలో రఘుపతి వెంకయ్య పురస్కారాన్ని రాష్ట్ర ప్రభుత్వం అందించి గౌరవించిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా సహాయ కార్యదర్శి వియ్యపు రాజు, జిల్లా కోశాధికారి కొండూరి రవీంద్ర, జిల్లా సమితి సభ్యులు ఆళ్ల సత్తిరాజు, విత్తనాల పోతురాజు, కందుబోతు బుజ్జి, వప్పల ఈశ్వరరావు, మామిడి విష్ణు, బుగతా శంకర్రావు నరాలశెట్టి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆస్తుల రక్షణ బాధ్యత పంచాయతీలదే

జడ్పీ సీఈవో నారాయణమూర్తి

విశాలాంధ్ర - యస్.రాయవరం: గ్రామాల్లో ఉండే ప్రభుత్వ ఆస్తులను రక్షించుకోవాల్సిన బాధ్యత పంచాయతీలకు ఉందని జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి నారాయణమూర్తి అన్నారు. గురువారం మండలంలో చిన్న గుమ్ములూరు రెవిన్యూ పరిధిలో నర్సీపట్నం రోడ్డు రైల్వే స్టేషన్ వద్ద జిల్లా వాస్తవంలో ఉన్న జడ్పీ అతిథి గృహాన్ని పరిశీలించారు. జిల్లా, మండల పరిషత్ పంచాయతీ స్థలాలను ఎప్పటికప్పుడు రక్షించుకోవాలని సూచించారు. ఈ స్థలమును పరిరక్షించాలని సామాజిక కార్యకర్త సోమిరెడ్డి నూకరాజు చేసిన ఫిర్యాదుపై విచారణ చేపట్టారు. అందులో భాగంగా ముందుగా మండల పరిషత్ కార్యాలయంలో తహశీల్దార్ జె.రమేష్ బాబుతో ఈ స్థలంకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా వరాహ నదిలోని మండల పరిషత్ సాధారణ నిధులతో పూడిక తీయడంపై సోమిరెడ్డి రాజు ఫిర్యాదు చేయడం జరిగింది. ఆ విషయంపై చర్చించగా స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడామైదానం అభివృద్ధి కొరకు ఈ నిధులు కేటాయించడం జరిగిందని ఎంపీడీవో సత్యనారాయణ సీఈఓకు తెలియజేశారు. వేమగిరి గ్రామంలోని పారిశుధ్య పనుల్లో వెనకబడి ఉందని వచ్చిన సర్వేపై తనిఖీ చేయడం జరిగింది. ఘన వ్యర్థ నిర్వహణ తో పాటు చెత్త చెదారం తొలగించాలని స్థానిక పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. గుడివాడ పంచాయతీ పరిధిలో ఘన వ్యర్థ నిర్వహణ కేంద్రాన్ని పరిశీలించి పంచాయతీకి సంపద సృష్టించే విధానం పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దూళి శ్రీనుబాబు తదితరులు పాల్గొన్నారు.

కలిగొట్లలో ఆరోగ్య శిబిరం

విశాలాంధ్ర - దేవరాపల్లి: మండలంలో కలిగొట్ల గ్రామంలో అనీల్ నీరుకొండ ఆసుపత్రి వారి సహకారంతో కస్పా జగన్నాధపురం విశ్వ హిందు పరిషత్ ఉపాధ్యక్షులు కొండలరావు (మాస్టర్) నేతృత్వంలో అలాగే దేవరాపల్లి మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి డి.డి.నాయుడు ఆధ్వర్యంలో గురువారం ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళ్ళు, గుండె, మరియు జనరల్ సర్జన్ స్పెషలిస్ట్ లచే పరీక్షలు జరిపించారు. ఈ ఆరోగ్య శిబిరంలో అనిల్ నీరు కొండ హాస్పిటల్ జనరల్ మెడిసిన్ డాక్టర్ గణేష్, జనరల్ సర్జన్ డాక్టర్ హరిణి,ఆఫ్తమాలజీ డాక్టర్ రాష్మి,ఆర్థో డాక్టర్ యోగిత ఈ కార్యక్రమంలో వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అలాగే రైవాడ జలాశయం చైర్మన్ పోతల పాత్రినాయుడు,తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకుడు పైలా ప్రసాద్‌రావు ఈ కార్యక్రమాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో అనిల్ నీరు కొండ హాస్పిటల్ సిబ్బంది కిన్నెర,భూలక్ష్మీ పాల్గొన్నారు.

మరిడిమాంబ ఆలయ నిర్మాణ పనులు ప్రారంభం

విశాలాంధ్ర -మునగపాక: మండలంలో తోటాడ పంచాయతీ పరిధిలో గ్రామదేవత మరిడిమాంబ ఆలయ నిర్మాణ పనులను శాస్త్రోక్తంగా ప్రారంభించారు. వేద పురోహితులు నిర్ణయించిన సమయానికి కొబ్బరికాయ కొట్టి పనులకు శ్రీకారం చుట్టారు. సర్పంచ్ దొడ్డి మంగవేణి కోటేశ్వరరావు, ఎంపీటీసీ కాండ్రేగుల వెంకటలక్ష్మి రెండు గ్రామాల పెద్దల సమక్షంలో శిల్పి స్వామీజీకి పనులను అప్పగించారు. ఆలయ నిర్మాణానికి కావాల్సిన వనరుల సమీకరణకు కమిటీ సభ్యులు చొరవ చూపి అనుకున్న సమయానికి ఆలయం నిర్మాణం పూర్తయ్యేలా చూడాలని కోరారు.ఈ కార్యక్రమంలో పోలమరశెట్టి మురళి,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారం అలసత్వం వీడాలి

విశాలాంధ్ర - బుచ్చియ్యపేట: సమస్యలు పరిష్కారంలో అధికారులు అలసత్వం వీడాలని జడ్పీటీసీ దొండా రాంబాబు అన్నారు. గురువారం ఎంపీపీ దాకవరపు నాగేశ్వరి దేవి అధ్యక్షతన, ఎంపీడీఓ సిహెచ్ భానోజీరావు ఆధ్వర్యంలో బుచ్చయ్యపేట మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ముందుగా ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన మాజీ ఎంపీడీఓ వి. విజయలక్ష్మి, మంగళాపురం ఎంపీటీసీలకు 2 నిమిషాలు మౌనం పాటించి నివాళులు అర్పించారు. సర్వసభ్య సమావేశంలో అధికారులను ప్రజాప్రతినిధులు నిలదీశారు. గ్రామాల్లో పారిశుధ్యం నిర్వహణ సక్రమంగా లేదని, ప్రభుత్వ ఆసుపత్రులలో పరీక్షలు నిర్వహించకపోవడంతో ప్రజలు ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయిస్తున్నారని అన్నారు. నాసిరకం విత్తనాలతో రైతులు నష్టపోయారన్నారు. సకాలంలో రైతులకు ఎరువులు అందించాలన్నారు. ఉదయం 10:30 ప్రారంభం కావలసిన సమావేశం అధికారులు, ప్రజాప్రతినిధులు అలసత్వంతో దాదాపు మధ్యాహ్నం 12 గంటలకు కానీ ప్రారంభం కాలేదు. ఇటీవల జిల్లా కలెక్టర్ వడ్డాది మేజర్ పంచాయితీ సందర్శనలో భాగంగా మండలంలో పారిశుధ్యం, త్రాగునీరు, ఆర్ డబ్ల్యు ఎస్, పంచాయితీ రాజ్, రెవిన్యూ తదితర శాఖల మండల అధికారుల పనితీరుపై ఆగ్రహం వ్యక్తం చేసినప్పటికి సాక్షాత్తు జిల్లా కలెక్టర్ మళ్ళీ వచ్చేవారం మండలానికి వస్తానని హెచ్చరించిన అధికారులు తీరులో ఎలాంటి మార్పు లేదని చెప్పడానికి నిదర్శనం ఈ సమావేశమే. సమయపాలన లేకుండా 12 గంటలకు కూడా ఒక్కరు ఒకరుగా చేరుకున్నా 28 శాఖలు అధికారులు హాజరు కావలసి ఉండగా 14 శాఖల అధికారులు డుమ్మా కొట్టారంటే ఏమాత్రఇం చిత్తశుద్ధి ఉందో అర్థమవుతుంది. ఒక క్రమ పద్ధతిలో వరుస క్రమంలో కుర్చీలు ప్రొటొకాల్ ప్రకారం డిస్‌ప్లే బోర్డులు కూడా ఏర్పాటు చేయలేదు.

విద్యారంగ సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

విశాలాంధ్ర - చోడవరం: విద్యారంగ సమస్యలను తక్షణమే పరిష్కరించాల్సిందిగా డిమాండ్ చేస్తూ.. ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంస్థ (పిడిఎస్‌ఓ) రాష్ట్ర అధ్యక్షులు ఎన్.భాస్కర్ ఆధ్వర్యంలో గురువారం చోడవరంలో విద్యార్థులు ర్యాలీ, మానవహారం, ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా పిడిఎస్‌ఓ రాష్ట్ర అధ్యక్షుడు భాస్కర్ మాట్లాడుతూ డిగ్రీ అడ్మిషన్లను ఆఫ్లైన్లో తక్షణమే ప్రారంభించాలని, పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్, మెస్ ఫీజులను వెంటనే రిలీజ్ చేయాలన్నారు. ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్లు కోట్ల రూపాయలు పెండింగ్ లో ఉండడం వలన ఆయా కోర్సులు పూర్తిచేసుకుని సర్టిఫికెట్ల కోసం వెళ్లే విద్యార్థుల మీద కాలేజీలు ఒత్తిడి తెస్తూ ఫీజులు పూర్తిగా కడితేనే సర్టిఫికెట్లు, టీసీలు ఇస్తామని ఇబ్బంది పెడుతున్నారని తెలిపారు. గత్యంతరం లేక ఉన్నత చదువులు చదవడం కోసం వెళ్లేవాళ్లు, సర్టిఫికెట్లు అవసరం అయిన పేద మధ్య తరగతి విద్యార్థులు అప్పులు చేసి, ఫీజులు కట్టాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలియజేశారు. రాష్ట్రవ్యాప్తంగా బీసీ హాస్టల్స్ కు సొంతభవనాలు లేక అద్దె భవనాల్లో, కూలిపోయే బిల్డింగుల్లో ఇబ్బందులకు గురవుతూ విద్యార్థులు ఉంటున్న పరిస్థితి ఉందని, జిల్లాలో ప్రతి రెండు బీసీ హాస్టల్స్ కు ఒక వార్డెన్ మాత్రమే ఉన్నారని, బీసీ, ఎస్సీ, ఎస్టీ సంక్షేమ హాస్టల్స్ లో కుక్ , కమాటి, వాచ్మెన్ పోస్టు ఖాళీగా ఉన్నాయిని, వాటిని భర్తీ చేయాలన్నారు. అనంతరం తహసిల్దార్ రామారావుకు విద్యారంగ సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌ఓ జిల్లా కమిటీ సభ్యులు బి.కుమార్ , బి.గణేష్, ఎం.మనోజ్, వై.రాజు ,ఆర్.రామకృష్ణ, వై.వరహాలు నాయుడు, విద్యార్థులు పాల్గొన్నారు.

I.A. లలో నోటీసు
మహారాజశ్రీ అనకాపల్లి 10వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో

I.A.464/2023 IN I.A 465/2023 IN I.A 466/2023 IN O.S. 29/2017

బిట్విన్:
కంకటాల వెంకట్రావు (డైడ్) వగైరాలు ...పిటిషనర్లు/వాదులు

అండ్:
బండారు పోతునాయుడు వగైరాలు ....రెస్పాండెంట్లు/ప్రతివాదులు

నోటీసు

టు
14వ రెస్పాండెంట్:-
రెడ్డి సన్యాసమ్మ, భర్త పేరు తెలియదు, తాళ్ల దిబ్బ, చిప్పాడ పంచాయతీ, పూడిమడక పోస్ట్, అచ్యుతాపురం మండలం, అనకాపల్లి జిల్లా.
పై నెంబరు పిటీషన్లలో పై కోర్టు వారు పంపిన నోటీసులు మీరు అందుకోనందున, సదరు కోర్టు వారు మీ హాజరు నిమిత్తం 20-8-2025వ తేదీకి వాయిదా వేసి ఉన్నారు. కావున ఆరోజు ఉదయం 10:30 నిమిషములకు మీరు స్వయంగా గాని లేక మీ తరపున లాయరు గారు గాని, పై కోర్టులో హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనిచో మీ పరోక్షమందు పై నెంబరు పిటీషన్లు తీర్మానించబడును.

ఎ.వి.ఎస్.భవానిప్రసాద్
అడ్వకేట్, అనకాపల్లి

ఘనంగా కరణం ధర్మశ్రీ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - యలమంచిలి: యలమంచిలి నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త, అనకాపల్లి పార్లమెంటు ఇన్చార్జి కరణం ధర్మశ్రీ జన్మదిన వేడుకలు యలమంచిలి పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. వైసీపీ నాయకులు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు బొద్దపు ఎర్రయ్య దొర, మున్సిపల్ వైస్ చైర్మన్లు బెజవాడ నాగేశ్వరావు, అర్రేపు గుప్త, కౌన్సిలర్లు సంతోష్, అచ్యుతరావు, వెంకట్, నర్సింగ్ రావు, త్రినాథ్, గ్రామీణ అధ్యక్షులు కొల్లి త్రినాథ్, దాసరి కుమార్, కొండబాబు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా పసర మారమ్మ పండగ

విశాలాంధ్ర - కశింకోట: మండలంలోని బయ్యవరం గ్రామంలోని గురువారం సాయంత్రం గ్రామ పొలిమేర వద్ద ఉన్న పసరమారమ్మ తల్లి పండుగ ఘనంగా బయ్యవరం గ్రామ కూటమి నాయకులు ఆధ్వర్యంలో జరిగింది. అమ్మవారికి పెద్ద ఎత్తున మహిళలు పాల్గొనిఅమ్మవారికి ఘటాలతో ఊరేగింపు చేసి వసుపు కుంకుములతో పూజలు చేసి రైతులకు వ్యవసాయం మరింత లాభసాటిగా రావాలని మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, భక్తులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

చలో విజయవాడ గోడ పత్రిక ఆవిష్కరణ

విశాలాంధ్ర - సబ్బవరం: సీపీఎస్ ఉద్యోగుల సమస్యల పరిస్కారం కోసం సెప్టెంబర్ 1 రాష్ట్ర స్థాయిలో నిర్వహిస్తున్న "చలో విజయవాడ" గోడ పత్రికలు అనకాపల్లి జిల్లాలో ఆవిష్కరించడం జరిగిందని రాష్ట్ర అధ్యక్షులు కోరుకొండ సతీష్ తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ సెప్టెంబర్ 1న రాష్ట్ర స్థాయిలో నిర్వహిస్తున్న చలో విజయవాడ కార్యక్రమంలో అత్యధిక సంఖ్యలో పాల్గొని నిరసనను ప్రభుత్వంకు తెలియజేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో విశాఖ జిల్లా అధ్యక్షులు గూనూరు శ్రీను, మధుక్రిష్ణ, అప్పాజీ, ప్రతాప్, ఆనంద్,భాస్కర్, శ్రీను,గణేష్, ప్రవీణ్ లు తదితరులు పాల్గొన్నారు.

శ్రీదేవి అమ్మవారికి 12 తులాల వెండి కాసులు విరాళం

విశాలాంధ్ర - వి.మాడుగుల: మాడుగులలోని శ్రీదేవి అమ్మవారికి మాడుగులకు చెందిన బంగరాల రాము, కృష్ణవేణి దంపతులు 12 తులాల వెండి కాసులు, గురువాం చిట్టిబాబు, కొండాజీ దంపతులు వారి కుమార్తె రమ్యశ్రీ, కుమారులు ఉమాశంకర్ వారి ఆర్థిక సహాయంతో ఇత్తడితో తయారు చేసిన పాదాలను గురువారం విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు నున్న వాసు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ గౌరవ అధ్యక్షులు శ్రీనాథు శ్రీనివాసరావు, అధ్యక్షులు ఎస్‌వి.కొండలరావు తదితరులు విరాళ దాతలను ఘనంగా సత్కరించారు. అమ్మవారి ఆలయ అభివృద్ధికి సహకరిస్తున్న భక్తులకు ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.

ఇళ్ల పట్టాలు కాదు..ప్యాకేజీ మాటేంటి..?

విశాలాంధ్ర - నక్కపల్లి: వైజాగ్ చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్‌లో ఇల్లు కోల్పోతున్న వారికి ఇళ్ళ స్థలాలు పట్టాలు లాటరీ తీయడం కొరకు గురువారం అమలాపురం పంచాయతీ, పాటి మీద సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభకు నర్సీపట్నం రెవెన్యూ డివిజనల్ అధికారి, వైజాగ్ చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ ఆర్ అండ్ ఆర్ అధికారి వి.వి.రమణ మాట్లాడుతూ వైజాగ్ చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ సందర్భంగా ఇళ్ళు కోల్పోతున్న వారు కుటుంబాలలో పద్దెనిమిది సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరికీ ఐదు సెంట్లు స్థలం ఇస్తామని, గ్రామాలు వారీగా అందులో కుటుంబాలు వారీగా స్థలాలు కేటాయిస్తామని తెలిపారు. వెంటనే సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు కలుగజేసుకుని మాట్లాడుతూ ఈ సభలో పాల్గొన్న నిర్వాసితులు ఎవరు మొఖాల్లో ఆనందం లేదని, వారి మాటలలో సంతోషం లేదని తీవ్రమైన నిరుత్సాహం, నిరాశ ఉందన్నారు. ఇళ్లు పట్టాలు పొందడం అనేది నిర్వాసితులు హక్కు అని, ముందు ప్యాకేజీ విషయం తేల్చాలని ఇరవై ఐదు లక్షలు ప్యాకేజీ ఇవ్వాలని, నిర్వాసితులకు ఆర్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ వీసం రామకృష్ణ మాట్లాడుతూ నిర్వాసితులకు పూర్తి స్థాయిలో పరిహారం, ప్యాకేజీ చెల్లించకుండా ఆడ పిల్లలకు ప్యాకేజీ ఇవ్వాలని, షెడ్లులకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. దీనిపై ఆర్ అండ్ ఆర్ అధికారి స్పందించకపోవడంతో నిర్వాసితులు సభను బోయ్ కట్ చేసి సభా ప్రాంగణం బయట బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్య క్రమంలో నక్కపల్లి తహశీల్దార్ నరసింహా మూర్తి, తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గింజాల లక్ష్మణరావు, నాయకులు, ఎం.రాజేష్, సూరకాసుల గోవింద్,తళ్ళ భార్గవ్, గంటా తిరుపతిరావు, గోసల కాసులమ్మ పాల్గొన్నారు. నర్సీపట్నం డిస్ పి.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో, నక్కపల్లి, అడ్డు రోడ్డు సర్కిల్ ఇన్స్పెక్టర్ పర్యవేక్షణలో పెద్ద ఎత్తున పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

3న ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర - కే.కోటపాడు: సంఘమిత్ర రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో ఈనెల 3 న దాలివలసలో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని సొసైటీ కార్యదర్శి బొంతు మంగపతి రావు తెలిపారు. చెవి ముక్కు గొంతు వైద్యానికి సంబంధించి విశాఖ కేజీహెచ్ ఈఎన్టీ ప్రొఫెసర్ డాక్టర్ బండారు రామచంద్రరావు వైద్య బృందం ఈ శిబిరంలో పాల్గొంటారని అన్నారు. అలాగే ఒమేగా క్యాన్సర్ ఆసుపత్రి వారిచే పురుషులకు అన్ని రకాల క్యాన్సర్ పరీక్షలు ఉచితంగా నిర్వహించి అవసరమైన వారికి ఆరోగ్యశ్రీ ద్వారా ఆపరేషన్లను నిర్వహించడం జరుగుతుందని అన్నారు.

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర గ్రామీణ నీటి పారుదల సంస్థ
అనకాపల్లి విభాగము
షార్ట్ టెండర్ ప్రకటన

Tender notice No: 01/EE/RIC/AKP/2025 - 26 తేదీ: 31.07:2025

అనకాపల్లి జిల్లా యందు 49.00 లక్షల అంచనా విలువ గల వివిధ గ్రాంట్స్ క్రింద మంజూరు అయిన 02 పనుల కొరకు సీలు వేసిన టెండర్లు కోరబడుతున్నవి టెండర్ షెడ్యూల్ దరఖాస్తు చివరి తేదీ 06.08.2025 టెండర్ స్వీకరణకు చివరి తేదీ 12.08.2025 మ 3.30 గంటల వరకు.

మిగతా వివరములకు కార్యాలయ పని వేళ యందు సంప్రదించ వలసినదిగా కోరడమైనది.

కార్య నిర్వహాక ఇంజనీర్

SOUTH INDIAN Bank
ది సౌత్ ఇండియన్ బ్యాంక్: రీజనల్ ఆఫీసు, విజయవాడ
డోర్ నం: 54-18-37/3-1, 1వ అంతస్తు, శ్రీసాయి వెంకట కృష్ణ నిలయం, రేడియో కాలనీ, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520008, Email:ro1021@sib.co.in

RO/9021/ REC/GEN/31/25-26 తేది: 31.07.2025

టెండరు మరియు వేలం అమ్మకం ప్రకటన

ఏదైతే, 1) శ్రీమతి వెంకట నూక నాగరత్నం కొల్లోజు (ప్రొప్రైటర్- మెసర్స్ శ్రీ లక్ష్మీ గణపతి ఇండస్ట్రీ), సర్వే నం.11/1, బౌలువాడ గ్రామం, అనకాపల్లె, విశాఖపట్నం, ఆం.ప్ర-531001; 2) శ్రీ శ్రీనివాస్ రావు కట్టోజు, డోర్ నం.10-1-104, పిల్లవారి వీధి, ఫిష్ మార్కెట్ దగ్గర, అనకాపల్లె, విశాఖపట్నం, ఆం.ప్ర-531001, 3) శ్రీమతి ద్వారపూడి లక్ష్మి, డోర్ నం.12-41-13, సత్యసాయి మార్గ్, ఆర్‌టిసి కాంప్లెక్స్, అనకాపల్లి, విశాఖపట్నం, ఆం.ప్ర-531001 వారిని ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద, సదరు నోటీసులో చూపినట్లుగా సదరు ఖాతాల్లో, తదుపరి వడ్డీ& పెనల్ వడ్డీ/చార్జీలుతో దానిలో పేర్కొన్న బకాయిలను తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ, ఎన్‌పిఏ ఖాతా మెసర్స్ శ్రీ లక్ష్మి గణపతి ఇండస్ట్రీ లో రెఫరెన్స్: ఆర్ఓ/హెచ్‌వైడి/ఎస్‌ఏఆర్/ఆర్‌ఈ/452/2022-23 తేది: 25.04.2022 ద్వారా అధీకృత అధికారి డిమాండ్ నోటీసును జారీచేశారు. అయితే, బకాయి మొత్తాలను రుణగ్రహీత/ హామీదారులు తిరిగి చెల్లించుటలో విఫలంచెందియున్నందున, సెక్యూర్డ్ క్రెడిటర్ యొక్క అధీకృత అధికారి, వారి పేరున నెలకొల్పబడిన ఏదైతే సెక్యూరిటీ ఇంటరెస్ట్ పై, **09.02.2024**న భౌతిక స్వాధీనంచేసుకొన్నారు.
చరాస్తులు/ సరుకులు అందు కలిగిన వాటిని కూడా, అధీకృత అధికారి భౌతిక స్వాధీనంచేసుకొన్నందున, ఏదైతే షెడ్యూలులో మరింత విపులంగా వివరించబడి మరియు రెఫరెన్స్: ఆర్ఓ/హెచ్‌వైడి/ఆర్ఇఎస్/149/2025-2026 తేది: 30.06.2025తో 02.07.2025న రుణగ్రహీతలు/ తాకట్టుదారులు/ హామీదారులకు నోటీసు జారీచేసి, 16.07.2025న లేదా ముందుగా చరాస్తులను తొలగించవలసిందిగా మరియు వాటికి బ్యాంకు హామీ ఇవ్వదు అని తెలియజేస్తూ, విఫలం చెందిన, సదరు చరాస్తులను బ్యాంకు విక్రయించుటకు అధికారం ఉంటుందని మరియు దాని అనుసరించి ఆస్తులను వేలం వేయబడునని తెలిపింది.
నోటీసు జారీచేసినప్పటికీ రుణగ్రహీత/ తాకట్టుదారులు/ హామీదారులు/ చరాస్తుల/సరుకుల యజమానులు పై చరాస్తులు/ సరుకులను డెలివరీచేయుటలో విఫలం చెందియున్నందున, మరియు దాని ప్రాతిపదికన చరాస్తులు/ సరుకులను బ్యాంకు అమ్మకానికి పెడుతుంది.
ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా, ఇందు దిగువ షెడ్యూలులో మరింత విపులంగా వివరించిన చరాస్తులు/సరుకులును, 22.05.2025 నాటికి మొత్తాలు **రూ.48,28,141.94 (రూపాయలు నలభై ఎనిమిది లక్షల ఇరువై ఎనిమిది వేల నూటా నలభై ఒకటి మరియు తొంభై నాలుగు పైసలు మాత్రమే)**లను తదుపరి వడ్డీ, ఖర్చులు & వ్యయాలతో రియలైజ్‌చేయుటకుగాను, ఎన్‌పిఏ ఖాతా గాజువాక బ్రాంచి యొక్క మెసర్స్ శ్రీ లక్ష్మీ గణపతి ఇండస్ట్రీస్ పై దిగువ నియమాలు & షరతుల ప్రాతిపదికన అందు దిగువ పేర్కొన్న తేదీన & ప్రదేశం వద్ద "ఏది ఎక్కడ ఎలా ఉన్నది, అది అక్కడ అలాగే ఉంటుంది" ప్రాతిపదికన టెండరు మరియు వేలం ద్వారా విక్రయించబడుతుంది.

ఆస్తి పేరు/అసెట్ యజమాని: ద్వారపూడి లక్ష్మి			
ఆస్తి/అసెట్ వివరణ- ఆవరణలో ఉన్న చరాస్తులు	క్ర.సం.	వివరాలు	పరిమాణం
	1	అల్మారాలు-2	2
	2	వుడెన్ కాట్స్& మ్యాట్రెసెస్-2	2
	3	టీవి సన్సూయి(పాత)-1	1
	4	వుడెన్ కాట్-1	1
	5	సామ్‌సంగ్ ఫ్రిడ్జ్-1 (వినియోగించింది)	1
	6	కిచెన్ యుటెన్సిల్స్	-
రిజర్వు ధర	రూ.5800.00 (రూ. ఐదు వేల ఎనిమిది వందలు)		
ధరావత్తు (ఇఎండి)	రూ.580.00 (రూ. ఐదు వందల ఎనిమిది)		
అమ్మకం తేది, సమయం& ప్రదేశం	**14.08.2025, ఉ॥ 11.30గం.లు, ది సౌత్ ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్,** గాజువాక బ్రాంచి, డోర్ నం.11-4-2, వార్డు నం.63, సింహాద్రి స్క్వేర్, కసతి రోడ్, కైలాష్ నగర్, గాజువాక, విశాఖపట్నం, ఆం.ప్ర-530 026.		
ధరావత్తు /అమ్మకం మొత్తం దాఖలుచేయు విధానం	ధరావత్తు& అమ్మకంకు సంబంధించిన మొత్తాలు అన్నింటిని, ది సౌత్ ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్, బ్రాంచి డైమండ్ పాయింట్ (ఐఎఫ్ఎస్‌సి కోడ్: ఎస్ఐబిఎల్0000413) లో "అధీకృత అధికారి"చే నిర్వహించబడు ఖాతా నం.: 0413073000000587కు ఆర్‌టిజిఎస్ ద్వారా లేదా హైదరాబాద్ వద్ద చెల్లుబడునట్లుగా "అధీకృత అధికారి" ది సౌత్ ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్' పేరున డిమాండ్ డ్రాఫ్టు విధానం ద్వారా చెల్లించవలెను.		
ధరావత్తుతోపాటు టెండర్ దాఖలుచేయుట కొరకు చివరి తేది& సమయం	ధరావత్తును 13.08.2025న లేదా ముందుగా మ॥ 03:00గం.లలోగా డిపాజిట్‌చేయవలసి ఉంటుంది.		
తదుపరి సమాచారం కొరకు మరియు ఆస్తులను పరిశీలించుట కొరకు, ఆసక్తిగల టెండరుదారులు ఏదేని పనిదినమున, ది సౌత్ ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్, బ్రాంచి: గాజువాక లేదా ది చీఫ్ మేనేజర్‌ను రీజనల్ ఆఫీసు, విజయవాడ (మొబైల్ నం. 0970107060/ 09000297130)పై సంప్రదించవచ్చును.			

తేది: 31.07.2025
ప్రదేశం: విజయవాడ

అధీకృత అధికారి
(చీఫ్ మేనేజర్)
ది సౌత్ ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్.

పెన్షనర్ల సమస్యలు పరిష్కారానికి కృషి

విశాలాంధ్ర - యలమంచిలి: స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తున్నట్లు స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్ల అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు వి జగన్నాధరావు అన్నారు. గురువారం స్థానిక ఎన్జీవోస్ హెూమ్ లో సర్వసభ సమావేశం స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్ తలకాయ యూనిట్ అధ్యక్షులు సిహెచ్ సోమేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జగన్నాధరావు మాట్లాడుతూ స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్ల అసోసియేషన్ స్థాపించిన నాటి నుండి నేటి వరకు పెన్షనర్ల అనేక సమస్యలు పరిష్కరించినట్లు ఆయన తెలిపారు. పెన్షనర్ల, ఫ్యామిలీ పెన్షనర్లకు అన్ని విధాల అసోసియేషన్ ఆదుకుంటుందని వెల్లడించారు. అనంతరం 4 మంది 75 సంవత్సరాలు నిండిన విశ్రాంతి ఉద్యోగులకు సన్మాన

నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కే సత్య రావు, కార్యదర్శి జి సాంబమూర్తి మరియు పెన్షనర్లు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

63 అడుగుల ఆది గణపతి పోస్టర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర - చోడవరం : సి డి వి ఎం కమ్యూనిటీ ఫౌండేషన్ సద్భావ టీం ఆధ్వర్యంలో చోడవరంలో నెలకొల్పబడుతున్న 63 అడుగుల ఆది (మట్టి) గణపతి గోడ పత్రికను గురువారం స్థానిక స్వయంభు విఘ్నేశ్వరాలయంలో ఆవిష్కరించారు. సద్భావ టీం మరియు ఆదిగణపతి 108 కమిటీ ఆధ్వర్యంలో హార్డింజి రెస్ట్ హౌస్ ఆవరణలో 63' అడుగుల (మట్టి) ఆది గణపతి విగ్రహం నెలకొల్పేందుకు ఆధ్యాత్మికత భావంతో సంకల్ప సిద్ధులయ్యారు. సద్భావ టీం సభ్యులు, ఉత్సవ కమిటీ, భక్తులు వినాయకుని ఆలయం నుండి హార్డింజి రెస్ట్ హౌస్ వరకు పోస్టర్ ర్యాలీ నిర్వహించి, విశిష్ట సేవా కార్యం యొక్క గొప్పతనాన్ని ప్రజలకు అవగాహన కల్పించారు. చోడవరం చరిత్రలో తొలిసారి ఇంతటి విశాలమైన మట్టి వినాయక విగ్రహం ప్రతిష్ఠితమవ్వడం పట్ల స్థానికులు, ప్రముఖులు సీనియర్లు ఆనందంతో స్పందించి, తమ భక్తి శ్రద్ధలను చాటి చెబుతున్నారు. ఈ కార్యక్రమంలో అహర్నిశలు సేవలందిస్తున్న భక్తులు, కార్మిక మిత్రులకు అందరికి పాంప్లెట్లు, మిఠాయిలు అందజేసి, ఆత్మీయతతో ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకున్నారు. ఈ కార్యక్రమంలో సిడివిఎం కమ్యూనిటీ ఫౌండర్ రాజేష్ కొప్పాక, సబ్ రిజిస్ట్రార్ గీతా లక్ష్మి, స్వయంభూ విఘ్నేశ్వర దేవస్థానం చైర్మన్ శ్రీ పసుమర్తి సాంబ, ఎంపీపీ గాడి కాసులమ్మ, ఉప్పల రజిని, కుమారి, పసుమర్తి (బ్రూక్ బాండ్) శ్రీను, మూర్తి, సువ్వాడ విజయలక్ష్మి, ఉపాధ్యాయుల శ్రీనివాసరావు, ఆదిగణపతి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. ఈ మహెూత్సవం చోడవరం యొక్క సాంస్కృతిక విశిష్టతను ప్రపంచానికి చాటేందుకు ఉన్నతంగా సాగాలని అందరూ భగవంతునిని ప్రార్థించారు. చోడవరం భవిష్యత్తులో మరొక కాణిపాకం వలె అభివృద్ధి చెందాలని ఆశిస్తూ భగవంతునిని ప్రార్థించారు.

స్మార్ట్ మీటర్లు బిగించడానికి వస్తే నిలదీయండి

విశాలాంధ్ర- సబ్బవరం: మండల కేంద్రమైన సబ్బవరం లో ఎస్సీ బీసీ కాలనీలో ప్రజాసంఘాల నాయకులు స్మార్ట్ మీటర్ల వల్ల వచ్చే ఇబ్బందులను ప్రచారం నిర్వహించారు. ఇండ్లకు స్మార్ట్ మీటర్లను బిగించడానికి వస్తే నిలదీయండని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గనిశెట్టి సత్యనారాయణ సబ్బవరం లో ఇంటింటి ప్రచారం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్మార్ట్ మీటర్లను బిగించడం వల్ల అధానీ కంపెనీ అధికంగా లాభాలను పొందుతూ ప్రజల సొమ్మును దోచుకోవడం కోసమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది ప్రజలపై చార్జీల రూపంలో భారీగా బారాలు పెరిగే ప్రమాదం ఉన్నదని దీనిని ప్రతి ఒక్కరూ వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. ప్రతిరోజు ట్రీక్ టైం పేరుతో ప్రజలు కరెంటు అధికంగా వాడే సమయంలో అధికంగా చార్జీలు వసూలు చేస్తామని ఒప్పందంలో పేర్కొన్నారన్నారు. ఇది క్రమేపి ప్రభుత్వం సంస్థ చేతుల నుంచి కరెంటు సరఫరా చేసే అదానీ కంపెనీ లాంటి ప్రైవేటు కంపెనీ చేతుల్లోకి పోతుందని ఈ ప్రమాదాన్ని గుర్తించాలని ప్రజలకు తెలియజేయడం జరిగినది. అంతేకాకుండా సెల్

ఫోన్ రీఛార్జ్ చేసుకునే విధంగా ముందుగా ప్రీపెయిడ్ గా చార్జీలు చెల్లించి ఆ డబ్బులు అయిపోయిన వెంటనే కరెంటు నిలిచిపోతుందని, మరల డబ్బులు చెల్లించి రీఛార్జి చేసిన తర్వాతే కరెంటు రావడం జరుగుతుందన్నారు. అటువంటి ప్రమాదాలు రాకుండా ముందస్తుగానే స్మార్ట్ మీటర్లను బిగించకుండా అడ్డుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు యు సత్యవతి. శ్యామల మహిళలు పాల్గొన్నారు.

డా బి ఆర్ అంబేద్కర్ గురుకులాల్లో స్పాట్ అడ్మిషన్స్ కోసం దరఖాస్తులు

విశాలాంధ్ర. సబ్బవరం: జిల్లాలోని.బి.ఆర్.అంబేద్కర్ గురుకులాల్లో 5వ తరగతి మరియు జూనియర్ ఇంటర్మీడియట్ ఎస్ సి విద్యార్థిని,విద్యార్థులకు స్పాట్ అడ్మిషన్ కోసం అంబేద్కర్ గురుకుల పాఠశాల/కళాశాలల్లో 2025-26విద్యాసంవత్సరమునకు గాను విశాఖపట్నం జిల్లా పరిధిలో గల 3 గురుకులాల్లో మరియు అనకాపల్లి జిల్లా పరిధిలో గల 8 గురుకులాల్లో 5వ తరగతి మరియు ఇంటర్మీడియట్ లో ఎస్ సి విద్యార్థిని,విద్యార్థులకు మిగులు సీట్ల భర్తీ కోసం సంబందిత ప్రిన్సిపాల్స్ స్పాట్ అడ్మిషన్ నిర్వహిస్తున్నట్లు ఈ రెండు జిల్లాల గురుకులాల సమన్వయకర్త యన్. రామకృష్ణ తెలిపారు. సీట్లు ఖాళీల వివరాలు ఇలా ఉన్నాయి.

విశాఖపట్నం జిల్లా శ్రీకృష్ణాపురం (బాలురు) 29 ఎంపీసీ - 15, బైపీసీ - 21, విశాఖపట్నం మేఘాద్రిగెడ్డ (బాలికలు) 40 ఎంపీసీ - 13, బైపీసీ - 0, విశాఖపట్నం సి.ఒ.ఇ, మధురవాడ (బాలికలు) 54 ఎంపీసీ - 20, బైపీసీ - 09, అనకాపల్లి జిల్లా దేవరాపల్లి (బాలురు) 37 ఎంపీసీ - 11, బైపీసీ - 22, అనకాపల్లి జిల్లా సబ్బవరం (బాలురు) 32 ఎం ఈ సి - 32, సీఈ సీ - 17, అనకాపల్లి జిల్లా గొలుగొండ (బాలురు) 58 ఎంపీసీ - 07, బైపీసీ - 14,అనకాపల్లి జిల్లా నక్కపల్లి (బాలికలు) 37 ఎంపీసీ - 21, బైపీసీ - 0, అనకాపల్లి జిల్లా కోనాం (బాలికలు) 53 ఎంపీసీ - 31, బైపీసీ - 14, అనకాపల్లి జిల్లా నర్సీపట్నం (బాలికలు) 0 ఎంపీసీ - 05, బైపీసీ - 05,అనకాపల్లి జిల్లా తాళ్ళపాలెం (బాలికలు) 24 ఎంపీసీ - 09, బైపీసీ - 0, అనకాపల్లి జిల్లా కొక్కిరాపల్లి (బాలికలు) 29 ఎంపీసీ - 05, బైపీసీ - 0 ప్రవేశము కోరు ఎస్ సి విద్యార్థిని విద్యార్థులు మాత్రమే పైన తెలిపిన అంబేద్కర్ గురుకుల పాఠశాల/కళాశాలల్లో నేరుగా సంప్రదించి ప్రవేశము పొందవచ్చునన్నారు.

కనోస ఇంగ్లీష్ మీడియం స్కూల్లో ఇన్వెస్టిచర్ సెరమనీ వేడుకలు

విశాలాంధ్ర - పాయకరావుపేట: పట్టణంలోని కనోస ఇంగ్లీష్ మీడియం స్కూల్లో ఇన్వెస్టిచర్ సెరమనీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈనెల 19 వ తేదీన విద్యార్థుల లీడర్ల ఎన్నికలు జరిగాయి. ఎన్నికల్లో ఎంపికైన స్కూల్ లీడర్స్, అసిస్టెంట్ స్కూల్ లీడర్స్, హౌస్ కెప్టెన్, వైస్ కెప్టెన్ ఎకో క్లబ్ టీం గా

నిలిచిన విద్యార్థులకు ఎస్సై పురుషోత్తం బ్యాడ్జీలు బహుకరించారు. లీడర్ల యొక్క బాధ్యతలు, విధులు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ తంకమ్, ప్రిన్సిపల్ సంతాన, వైస్ ప్రిన్సిపల్ వేణి, పిఈటి శ్రీను, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

నాగబాబుకు అపూర్వ స్వాగతం

విశాలాంధ్ర - అనకాపల్లి: జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి, శాసనమండలి సభ్యులు కొణిదెల నాగబాబు ఉత్తరాంధ్ర పర్యటన లో భాగంగా జిల్లాలో కార్యకర్తల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అనకాపల్లి నియోజకవర్గనికి విచ్చేసిన నాగబాబు కి అనకాపల్లి జనసేన పార్టీ కార్యాలయంలో అపూర్వ స్వాగతం పలికారు. మాజీమంత్రి , శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ ఆత్మీయ అలింగణంతో స్వాగతం పలికిన తర్వాత పూర్ణకుంభంతో స్వాగతం తెలిపి,

మర్యాదపూర్వకంగా భేటీ తర్వాత నాగబాబుకి నూకంభీకా అమ్మవారి చిత్రపట్టాన్ని అందించి, పట్టువస్త్రాలతో సత్కరించారు. కార్యక్రమంలో జనసేన నియోజకవర్గం ఇంచార్జ్ భీమర శెట్టి రామ్ కి, పిలా నాగ శీను, దూలం గోపి, చదరం నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

రాజవరం కాలువలో పూడికతీత పనులు

విశాలాంధ్ర - పాయకరావుపేట: మండలంలోని రాజవరం కాలువలో రూ. 2.60 లక్షలతో పూడికతీత పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు చించలపు ప్రదీప్, మాజీ అధ్యక్షులు పెదిరెడ్డి చిట్టిబాబు, మండల ప్రధాన కార్యదర్శి బొంది కాశీ విశ్వనాథ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంకిపాటి వెంకటేశ్వరరావు, కాలువ సంఘం అధ్యక్షులు పిరమళ్ళ గోవిందరావు, కాలువ సంఘం మాజీ అధ్యక్షులు కొడుకుల రాంబాబు, ఇరిగేషన్ డిఈ సురేష్, వేములపూడి అప్పారావు, డైరెక్టర్లు అడపా శ్రీను, రామచంద్ర రావు, హరి తదితరులు పాల్గొన్నారు.

అన్నదాత సుఖీభవ పథకం అర్హుల జాబితా

విశాలాంధ్ర - బుచ్చయ్యపేట: మండలంలోని అన్నదాతా సుఖీభవ పథకానికి 24,854 మంది రైతులుకు గాను 21,862 మంది అర్హులుగా గుర్తించామని ఏవో భాస్కరరావు తెలిపారు. మిగిలిన వారిలో 980 మంది అనర్హులని 2003 అర్జీలు రెవెన్యూ అధికారుల పరిశీలనలో ఉన్నాయని, 144 ఖాతాలకు ఆధార్ సీడింగ్ లేదని 92 మంది ఈ కేవైసీ చేసుకోలేదని 180 మందికి ఎన్సీపీ అకౌంటు లింకు లేదని తెలిపారు. అదే విధంగా 10 సెంట్లు పైబడి భూమి ఉన్న రైతులకు అన్నదాత సుఖీభవ పథకానికి అర్హులుగా గుర్తించామని తెలిపారు.

పారిశుధ్య లోపం వలన విష జ్వరాలు

విశాలాంధ్ర - బుచ్చయ్యపేట: మండలంలోని వడ్డాది పీహెచ్సీ పరిధిలో ఉన్న గ్రామాలలో ప్రస్తుతం ఫీవర్ సర్వే నిర్వహిస్తున్నామని సాధారణ జ్వరాలు మాత్రమే ఉన్నాయని సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఉండాలంటే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పరిసరాలను పరిశు భ్రంగా ఉంచుకోవాలని పారిశు ధ్యం మెరుగుపరచుకోవడం ద్వారా మాత్రమే సీజనల్ వ్యాధులను అరికట్టవచ్చని

వడ్డాది పిహెచ్సి వైద్యాధికారిణి డాక్టర్ మాధవి తెలిపారు. గ్రామాలలో పారిశుధ్య అంతంత మాత్రం గానే ఉందని పారిశుధ్య లోపం కారణంగా విష జ్వరాలు ప్రభలే అవకాశం ఉందని తెలిపారు .

ఘనంగా ఎస్సార్ దాట్ల వర్ధంతి వేడుకలు

విశాలాంధ్ర - కె. కోటపాడు : స్థానిక సిఐటీయు కార్యాలయంలో గురువారం ఎస్. ఆర్. దాట్ల వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కల్లుగీత కార్మిక సంఘం ఉపాధ్యక్షులు ఎర్ర దేవుడు మాట్లాడుతూ ఎస్ ఆర్. దాట్ల. కల్లుగీత కార్మిక సంఘం స్థాపించిన వారిలో ఒకరని అన్నారు. నిరంతరం ప్రజల పక్షం నిలబడి వారిని చైతన్య పరిచే వారని అన్నారు. కమ్యూనిస్టు పార్టీ లో క్రియాశీల పాత్ర పోషించి 1964 సంవత్సరంలో అత్తిలి నియోజవర్గంలో ఎమ్మెల్యేగా పోటీ చేసి గెలుపొందారన్నారు. శాసనసభలో ప్రజల సమస్యలు పై ప్రస్తావించి నియోజవర్గం ప్రజల అభివృద్ధికి నిరంతరం కృషి చేశారని ఆయన కొనియాడారు. దాట్ల.19 79 జూలై 31వ తేదీన మృతి చెందారని ఆయన ఆశయాలను ప్రజల ముందుకు తీసుకువెళ్లి ప్రజలను చైతన్య పర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం అధ్యక్షులు. కండేవల్లి సహదేవు డు. శెట్టి రమణ. దేవుడు నాయుడు. మహాలక్ష్మి. అప్పలనాయుడు శ్రీనివాసరావు మొదలగువారు పాల్గొన్నారు.

ఆయా ప్రాంతాల్లో నగరపాలక కమిషనర్ పర్యటన

విశాలాంధ్ర - విజయనగరం :క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య గురువారం వివిధ ప్రాంతాల్లో పర్యటించారు. ముఖ్యంగా కాలువల పరిశుభ్రత, పారిశుధ్య విధానాలను గమనించారు. అనంతరం అన్న క్యాంటీన్ కి చేరుకుని ప్రజలకు అందుతున్న ఆహార వివరాలను అడిగి తెలుసుకున్నారు. పారిశు ధ్య విధానంలో సిబ్బంది నిర్ణీత సమయానికి విధులకు హాజరవుతున్నారా లేదా అన్నది గమనించారు.

పొదలు, లతలు తొలగించే విధంగా చొరవ చూపాలని సిబ్బందికి సూచించారు. అన్ని ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచడం ద్వారానే ప్రజారోగ్యం మెరుగుపడుతుందన్న అభిప్రాయాన్ని ఆయన వ్యక్తం చేసారు.

వ్యాధులు ప్రబలకుండా చర్యలు

విశాలాంధ్ర -విజయనగరం :కాలానుగుణ వ్యాధులు ప్రబల కుండా అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ రీజనల్ డైరెక్టర్ బి.రవీంద్ర సిబ్బందికి ఆదేశించారు. గురువారం వివిధ అంశాలపై సమీక్ష నిర్వహించే నిమిత్తం విజయనగరం నగరపాలక సంస్థ కార్యాలయానికి చేరుకున్నారు. కమిషనర్ చాంబర్ లో ఈమేరకు అధికారులతో సమీక్షించారు. ముందుగా కాలానుగుణ వ్యాధులు ప్రబలకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు. నగరంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై ఆరా తీశారు. అలాగే రెవెన్యూ వసూళ్లలో లక్ష్యాలను అధిగమించాలని నిర్దేశించారు. అందరి సమన్వయంతో అన్ని రంగాలు అభివృద్ధి జరిగే విధంగా కృషి చేయాలని సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో కమిషనర్ పల్లి నల్లనయ్య,సహాయ కమిషనర్ కిల్లాన అప్పలరాజు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ కొండపల్లి సాంబమూర్తి, అసిస్టెంట్ సిటీ ప్లానర్లు హరిబాబు, రమణమూర్తి,ఈఈ ప్రసాదు, డీఈలు, ఏఈలు, ఆర్ఐలు పాల్గొన్నారు.

రైతుబజార్ భూమి రక్షణకై ప్రజా ఉద్యమం చేస్తాం

రౌండ్ టేబుల్ సమావేశంలో తీర్మానం..

విశాలాంధ్ర విజయనగరం టౌన్: పాత ఆసుపత్రి వద్ద ఉన్న రైతు బజార్ స్థలం పక్క ప్రభుత్వ స్థలం దానిని రక్షించుకోవడం కోసం ప్రజా ఉద్యమం చే పడతా మని పట్టణ పౌర సంక్షేమ సంఘం రౌండ్ టేబుల్ సమావేశం పెట్టిన తీర్మాణం ఏకగ్రీవంగా ఆమోదించారు. ప్రజా సంఘాలు,ప్రజలు మద్దతు కోరుతున్నట్లు పట్టణ పౌర సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి రెడ్డి శంకరరావు తెలిపారు. గురువారం స్థానిక ఎల్ బి జి భవనం లో ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశంలోముందుగా రౌండ్ టేబుల్ కార్యదర్శి రెడ్డి శంకరరావు తీర్మానం ప్రవేశపెట్టారు. అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శి తమ్మినేని సూర్యనారాయణ మాట్లాడుతూ రైతుబజార్ భూమి 22 ఏ లో నుంచి తప్పించి ప్రభుత్వ భూమిని రాజులకి అప్పగించిన అధికారులు తీరు అన్యాయమన్నారు. సంస్థానాలు అధీనంలో ఉన్న రైతుబజార్ భూమి సంస్థానాలు రద్దు అయిన తర్వాత ప్రభుత్వం భూమిగా మారిపోయిందన్నారు. 1948 లో జెమిందారి వ్యవస్థ రద్దు చేసి భూములన్నీ రైతువారి పద్ధతిలోకి రావడం జరిగిందన్నారు .1968 లో ల్యాండ్ సీలింగ్ చట్టం వచ్చిన తర్వాత అయితే ప్రభుత్వం చేతిలో లేదా మాన్సాస్ ట్రస్టు చేతిలో ఉన్నాయి తప్ప రాజులు చేతిలో ప్రత్యేకంగా భూములు ఏమి లేవన్నారు. కానీ ఈ రోజు ఈ భూములు మావి అని చెప్పి చీకటి జీఓలు తెచ్చి అశోక్ గజపతిరాజు,వారసులు కలిపి భూములన్నీ కాజేయాలని చూస్తున్నారన్నారు. రైతు సంఘం జిల్లా కార్యదర్శి బుద్ధరాజు రాంబాబు మాట్లాడుతూ గ వర్నగిరి సరిపోలేదా రైతు బజార్ కావల్సి వచ్చిందా అని ప్రశ్నించారు. ఉత్తరంధ్ర అభివృద్ధి వేదిక జిల్లా కన్వీనర్ ఎం శ్రీనివాస మాట్లాడుతూ నగరంలో ఉన్న చారిత్రిక కట్టడాలైన ఎమ్మార్ కాలేజీ, మహారాజు ఆసుపత్రి, మ్యూజిక్ కాలేజీ, సింహాచలం మేడ ఇవన్నీ కూడా తీసుకోరని గారంటీ ఏమిటని ప్రశ్నించారు.ఇప్పటికే సింహాచలం ఎందుకు కొట్టేస్తున్నారు ప్రజలకు చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. విజయనగరం కాలనీస్ అండ్ అపార్ట్ మెంట్స్ అసోసియేషన్ నాయకులు యూ ఎస్ రవి కుమార్, మాట్లాడుతూ చారిత్రిక కట్టడాలు, ప్రభుత్వ భూమి రక్షణ కోసం ఈ న రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేయడం మంచి నిర్ణయం అని ప్రభుత్వ స్థలాలు రక్షణ కోసం పోరాడాలన్నారు.ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వెంకటేష్, కులావివక్ష వ్యతిరేక పోరాట కమిటీ. జిల్లా కార్యాదర్శి ఆనంద్. సీఐటీయూ నగర కార్యదర్శి బుర్లు రమణ, అధ్యక్షులు జగన్ మోహన్, సోమేష్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి, హరీష్, సతీష్, అవాజ్ నాయకలు అస్లాం తదితరులు జరిగిందన్నారు.సమావేశానికి ప్రజలు,ప్రజా సంఘాలు పాల్గొని మద్దతూ ప్రకటించారు సమావేశంలో పట్టణ పౌర సంక్షేమసంఘం అధ్యక్షులు వి.రామచంద్రరావు వందన సమర్పణ చేశారు.

మాదకద్రవ్యాలు రహిత సమాజం కోసం యువత కృషి చేయాలి

విశాలాంధ్ర - బొబ్బిలి : నేటి యువతీ యువకులు మాదకద్రవ్యాలు మత్తు పదార్థాలు రహిత సమాజం కోసం కృషి చేయాలని నైతిక విలువలతో కూడిన విద్య పైన దృష్టి సారించి వివిధ పోటీ పరీక్షల్లో మంచి ఉద్యోగాలు సాధించి సమాజానికి కుటుంబానికి మంచి పేరు తీసుకురావాలని పట్టణ సీఐ సతీష్ కుమార్ పిలుపునిచ్చారు. జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ వకుల్ జిందాల్ సంకల్ప రథం ద్వారా కాలేజ్ లు స్కూల్ వద్ద పిల్లలకు గంజాయి మాదక దృవ్యాల వినియోగం వలన కలుగు చెడు ప్రభావాల గురించి తెలియ పరచమని ఆదేశాలు ఇచ్చినందున పట్టణ సీఐ సతీష్ కుమార్ ఆధ్వర్యంలో పట్టణం లో శ్రీచైతన్య కాలేజీ, వద్ద మరియు మున్సిపల్ హై స్కూల్, గొల్లపల్లి లో సంకల్పం రథం ద్వారా వీడియో క్లిప్ ద్వారా మాదక ద్రవ్యాలు పై పోరాటం పై చేపట్టిన కార్యక్రమానికి విద్యార్థుల నుండి విశేష స్పందన లభించింది. నేటి యువతీ యువకులు నైతిక విలువలతో కూడిన విద్య పైన దృష్టి సారించాలని ఉన్నత ఉద్యోగాలు సాధించి కుటుంబానికి సమాజానికి మంచి పేరు తీసుకురావాలని మత్తు పదార్థాల జోలికి వెళ్లి జీవితాలను

నాశనం చేసుకోవద్దని సిఐ అవగాహన కల్పించారు. గంజాయి, మత్తు పదార్థాలు వాడడము వలన యూవత తన బంగారు భవిష్యత్ ను ఏ విధముగా నాశనం చేసుకుంటున్నారో గంజాయి మత్తుపదార్థాలు బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలో తెలియజేశారు.

ప్రైమరీ హెల్త్ సెంటర్లకు అవగాహన

విశాలాంధ్ర - విజయనగరం టౌన్: గురువారంజిల్లా వైద్య, ఆరోగ్యశాఖఅధికారి కార్యాలయంలో జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డా. ఎస్. జీవన రాణి అద్వర్యం లో జిల్లాలో ఉన్న ప్రైమరీ హెల్త్ సెంటర్స్, అర్బన్ హెల్త్ సెంటర్స్, లకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎఫ్ డబ్ల్యూ సి, ఎఫ్ ఆర్ యు, పి పి యూనిట్

మెడికల్ అధికారులకు రాష్ట్ర ఎస్ ఎం ఓ జాన్ అద్వర్యం లో నిర్వహించడం జరిగింది. యు డబ్ల్యూ ఐ ఎస్ కమలాకర్ పోర్టల్ కోసం ఈ ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది, ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా వైద్య , ఆరోగ్యశాఖ అధికారి డా. రాణి , ఉప జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డా. సూర్య నారాయణ, జిల్లా టీకా నివారణ అధికారి డాక్టర్ ఆర్. అచ్యుత కుమారి, డా. సుబ్రమణ్యం జిల్లా లో గల వైద్య అధికారులు పాల్గొన్నారు.

మానవ హక్కుల సంఘం నూతన కార్యాలయం ప్రారంభం

విశాలాంధ్ర,విజయనగరం కంటోన్మెంట్: స్థానిక పూల్ బాగ్ లో గురువారం హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఫర్ ఇండియా (మానవ హక్కుల సంఘం)నూతన కార్యాలయంను సంస్థ చైర్మన్ డా చెన్నుపాటి శ్రీకాంత్ ,జాతీయ ప్రధాన కార్యదర్శి మాదాసు చరేంద్ర, ప్రెసిడెంట్ భోగవిల్లి వెంకట రమణ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ముఖ్య అతిథిగా జాతీయ ప్రధాన కార్యదర్శి చరేంద్ర మాట్లాడుతూ భోగవిల్లి వెంకట రమణ కి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు, రాష్ట్ర ఇంచార్జ్ గా పదవీ బాధ్యతలు అప్పగించడం జరిగిందని తెలిపారు. వెంకట రమణ మాట్లాడుతూ జిల్లా ప్రజలకు ఎవరికీ



ఎటువంటి సమస్యలు ఉన్న తమ దగ్గరికి వస్తే వారికి న్యాయం చేసేలా కృషి చేస్తామన్నారు. జిల్లా వైస్ ప్రెసిడెంట్ గా జి. భాస్కర్ రావు ను, ఆర్గనైజింగ్ సెక్రటరీ గా బి. కిషోర్ ను, జాయింట్ సెక్రటరీ గా బి. వెంకటేష్, విజయ్ ను మీడియా సెక్రటరీ గా సన్యాసి రావు ని నియమించారు.